APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



భరోసా వార్షికోత్సవం

5లో



సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నయ్

3లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 19-02-2025 | సంపుటి : 15 | సంచిక : 211 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## బాస్ ఈజ్ బ్యాక్!

- రంగంలోకి దిగుతున్న గులాబీ బాస్
- ప్రతివ్యూహాలతో కాంగ్రెస్ సిద్ధం
- త్వరలో ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్
- 19న తెలంగాణ భవన్‌కు రాక
- ఎర్రబెల్లి మరోసారి హాట్ కామెంట్స్
- ఏపీ తరహాలో తెలంగాణ పింక్‌బుక్ ప్రస్తావన



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి ఫిబ్రవరి 19వ తేదీ నాటికి 25 ఏళ్లు పూర్తవుతుంది. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించే అంశంపైన చర్చిస్తారని తెలుస్తోంది.మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపూర్తయ్యింది. కొత్త సర్కార్‌కు ఓ ఏడాది సమయం ఇవ్వాలని కొద్దిరోజులుగా పార్టీ నేతలకు కేసీఆర్ చెబుతూ వస్తున్నారు. అయితే ఇచ్చిన డెడ్‌లైన్ పూర్తి కావడంతో కేసీఆరే రంగంలోకి దిగబోతున్నట్లు తెలుస్తోంది.

**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఫుల్ యాక్టివ్ మోడ్‌లోకి వచ్చేసింది. ఇన్నాళ్లు ఫామ్‌హౌస్‌కే పరిమితం అయిన గులాబీ బాస్ కేసీఆర్. ఈనెల 19న తెలంగాణ భవన్‌కు రాబోతున్నారు.హైదరాబాద్ వేదికగా బీఆర్ఎస్ నేతలకు దిశానిర్ధేశం చేయబోతున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి ఫిబ్రవరి 19వ తేదీ నాటికి 25 ఏళ్లు పూర్తవుతుంది. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించే అంశంపైన చర్చిస్తారని తెలుస్తోంది.మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపూర్తయ్యింది. కొత్త సర్కార్‌కు ఓ ఏడాది సమయం ఇవ్వాలని కొద్దిరోజులుగా పార్టీ నేతలకు కేసీఆర్ చెబుతూ వస్తున్నారు. అయితే ఇచ్చిన డెడ్‌లైన్ పూర్తి కావడంతో కేసీఆరే రంగంలోకి దిగబోతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఏడాది కాలంగా కాంగ్రెస్ పాలనపై చర్చిస్తారని సమాచారం. అయితే చాలా రోజుల తర్వాత కేసీఆర్ తొలిసారి తెలంగాణ భవన్‌కు వస్తున్న కేసీఆర్. ఆ తర్వాత కూడా కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

**త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి**

మరోవైపు తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ భావిస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరంతా పార్టీ ఫిరాయించడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఈకేసు తీర్పు నేడు (మంగళవారం) వస్తుందని అనుకుంటోంది. ఒకవేళ సుప్రీంకోర్టు తీర్పు తమకు అనుకూలంగా వస్తే ఉప ఎన్నికల వేడిని మరింత రాజేయాలని గులాబీ పార్టీ లెక్కలు వేసుకుంటోంది. ఈ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే అన్ని సీట్లను గెలిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారట. ఐతే ఇన్నాళ్లు కేసీఆర్ ఫామ్‌హౌస్ కే పరిమితం అయ్యారని పార్టీ నేతలు నిరుత్సాహ పడుతున్నారు. ఇటీవల ఫామ్‌హౌస్‌లో ఆయన్ను కలిసిన సందర్భంగా ఈ అంశాన్ని పలువురు నేతలు లెవనెత్తారు.ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ఉపఎన్నికలనుప్రస్తావించారు తాను త్వ-రలోనే ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు రెడీ అయినట్టు వారితో చెప్పారట.

**ఎర్రబెల్లి హాట్ కామెంట్స్**

ఇదిలా ఉంటే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్ మరోసారి హాట్ కామెంట్స్ చేశా-రు. త్వరలోనే రేవంత్‌పై తిరుగుబాటు తప్పదని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో

మిగతా 2వ పేజీలో...

## హస్తం పార్టీ హనీమూన్ ముగిసింది!



- బోటుకు ఇక మరమ్మతులు అవసరం
- లేకపోతే పార్టీ పుట్టి మునిగేది ఖాయం
- ఎదురీత తప్పదని పీపుల్స్‌పల్స్ సర్వేలో వెల్లడి
- రైతు భరోసా వాయిదాలపై అపనమ్మకం
- ప్రహసనంగా ఇందిరమ్మ ఇళ్ల హామీ
- కులగణన, ఎస్సీ వర్గీకరణపై గందరగోళం
- పార్టీ కమిటీల పని తీరూ అంతంత మాత్రమే
- సోషల్ మీడియా ప్రచారంలోనూ విఫలం
- మెడపై కత్తిలా ఫిరాయింపుల కేసు
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమస్యలు
- కేసీఆర్‌పై సీఎం వ్యక్తిగత విమర్శలు కూడా మైనస్సే
- రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్తి
- గత ప్రభుత్వమే మేలు అనే భావన



**బ్యూరోచీఫ్, నీలగిరివార్త :** తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తెరదించుతూ మార్పు నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హనీమూన్ కాలం ముగిసింది. పగ్గాలు చేపట్టి 15 నెలలవుతున్నా మార్పుసంతృప్తి ఇటు రాష్ట్ర ప్రజల్లో, అటు కాంగ్రెస్‌లోనూ కనిపించడం లేదు.మిగులు బడ్జెట్ తెలంగాణాను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చినా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పదేపదే వల్లె వేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత ఏర్పడడం లేదు. పార్టీలోకూడా ఎక్కడోఏదో తెలియని అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇది మేం తెచ్చిన మార్పు అని బల్లగుద్ది చెప్పలేని పరిస్థితిలో పార్టీ ఉంది. రేవంత్ ప్రభుత్వం నుండి ప్రజలు ఆశించినంత మార్పు కన్పించకపోడం తో పార్టీకి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో క్షేత్రస్థాయి నుండి నిత్యం సమాచారం తెప్పించుకుంటున్న కాంగ్రెస్ అధిష్టానం చేతులు కట్టుకుని కూర్చుంటుందా? నష్ట నివారణలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జీగా ఉన్న దీపాదాస్ మున్షీ స్థానంలో కొత్తగా మీనాక్షి నటరాజన్‌ను పార్టీ నియ మించింది. పార్టీ ఇన్చార్జీ మార్పుతో తెలంగాణలో ప్రజలు, పార్టీ ఆశించిన మార్పు కాంగ్రెస్‌లో వస్తుందా? కాంగ్రెస్ పార్టీ రీచార్జ్ అవుతుందా? వంటి అనేక సందేహాలు పార్టీ నేతల, సాధారణ కార్యకర్తల మెదళ్లలో మెదులుతున్న నేపథ్యం.

**అనుకున్నంత సానుకూలత ఎందుకు రాలేదో?**

రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా ఎంతో కష్టపడి పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆ కష్టానికి ఫలితాలు కనబడడం లేదు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాల అమలుతో ఏడాదిలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ నియామకాలు, రూ. 25 లక్షలతో రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా ఏదో లోపంతో ప్రజల్లో సానుకూలత ఏర్పడడం లేదు.

**రైతు భరోసా అమలులో అపనమ్మకం**

రైతు భరోసా మొదట సంక్రాంతిలోగా అందిస్తామని, తర్వాత జనవరి 26న ఇస్తామని, అనంతరం మార్చి 31లోగా సంపూర్ణంగా పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కోటిన్నర ఎకరాలకు గాను ఇప్పటివరకూ విడతల వారీగా మూడెకరాల్లోపు రైతులకు 58 లక్షల ఎకరాల వరకు రూ. 3,487 కోట్లను జమ చేసింది. ప్రభుత్వం రైతు భరోసాను ఇస్తున్నామని ఎంత ప్రచారం చేస్తున్నా, ప్రణాళికబద్ధంగా లేకుండా విడతల వారీగా చెల్లిస్తుండడంతో ప్రభుత్వానికి రావాల్సిన మైలేజీ రావడం లేదు. తొలుత మొదటి పేజీ వార్త అయిన రైతు భరోసా ఇప్పుడు లోపలి పేజీల్లోకి పరిమితమైంది.

**ప్రహసనంగా ఇందిరమ్మ ఇళ్ల హామీ**

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నాలుగు లక్షల ఇళ్ల కోసం రూ. 22 వేలకుపైగా కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా గతంలో బీఆర్ఎస్ హయాంలో ఇళ్లు వచ్చిన వారికే మళ్లీ ఇండ్లు వస్తున్నాయనే ఆరోపణలున్నాయి. 40 లక్షల నూతన రేషన్ కార్డులు ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. తొలుత గ్రామ సభల ద్వారా అందరికీ ఇస్తామని చెప్పి, అనంతరం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పడంతో రేషన్ కార్డుల పంపిణీ ఒక ప్రహసనంగా మారింది. జనవరి 26న రూ.45 వేల కోట్ల వ్యయంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాలను

మిగతా 2వ పేజీలో...



## అర్థంపర్థం లేని హామీలు

- సీఎం రేవంత్ తీరుతో ప్రజల్లో గందరగోళం
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు ఖాయం
- మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజం

2లో

## సైబర్ నేరాలకు ఇక చెక్

- ఎక్కడో ఉండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025' కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** నేరాల శైలి మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్‌ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్మని తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో

మిగతా 2వ పేజీలో...

## ఆక్వాలో టెక్నాలజీ జోడిస్తే మంచి ఫలితాలు

- రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా గ్రోత్ ఇంజిన
- ఆక్వాలోనూ ప్రకృతి సేద్యం సాధించాలి
- ఆక్వాటెక్ ముగింపు ఉత్సవంలో సిఎం బాబు



**అమరావతి- నీలగిరివార్త :** టెక్నాలజీ వాడకంతో అక్వా రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని.. ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు

మిగతా 2వ పేజీలో...



## పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు

- భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో

## కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు

**రంగారెడ్డి- నీలగిరివార్త :** పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా



మిగతా 2వ పేజీలో...



## రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2లో

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

- ఎపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది
- నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదు-పాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ. 4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ. 6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు – రంగారెడ్డి,

మిగతా 2వ పేజీలో...

# పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలు

- భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్- నీలగిరివార్త :** పకడ్బందీగా కొత్త రెవెన్యూ చట్టం అమలుకు భూ భారతి విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని ఎంసీహెచ్ఆర్డీలో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష జరిపిన పొంగులేటి.. గత సర్కార్ హయాంలోని రెవెన్యూ చట్టంలో అన్నీ లోపాలు,లొసుగులే ఉన్నాయన్నారు. చట్టం తీసుకొచ్చి మూడేళ్లైనా విధివిధానాలు రూపొందించలేద న్నారు. మేధావులు,నిపుణులతో చర్చించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిని తీసుకొచ్చిందని చెప్పారు పొంగులేటి. భూ భారతి చట్టం తరతరాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందన్నారు. వీలైనంత త్వరగా విధివిధానాల రూపొందించి భూ భారతి రెవెన్యూ చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం పెనుమార్పులు తీసుకొస్తుందన్నారు. 2024 డిసెంబర్ 20 తెలంగాణ భూ భారతి 2024 బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. జనవరి 9న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

# ఆక్వాలో టెక్నాలజీ జోడిస్తే మంచి ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

చేయాలని అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని.. 2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని.. వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని.. అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సీఎం.. నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజుల పాటు విజయవాడలోని హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు.

# బాస్ ఈజ్ బ్యాక్!

మొదటిపేజీ తరువాయి..

25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంకు వ్యతిరేకంగా ఒక్కటయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు చూస్తున్నారని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ఓటమి భయంతోనే స్థానికసంస్థల ఎన్నికలువాయిదా వేశారని మాజీమంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు ఆరోపించారు.

**ఏపీ తరహాలో తెలంగాణ పింక్‌బుక్ ప్రస్తావన**

ఇక ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ బుక్ తరహాలో తెలంగాణ పింక్ బుక్ ప్రస్తావన తెచ్చారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ నేతల అక్రమ కేసులపూ పింక్ బుక్‌లో అన్ని రాసుకుంటున్నామనీ తాము అధికారంలోకి వచ్చాక లెక్కలు తీస్తామని హెచ్చరించారు. కవిత వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. అయితే ఇలా వరుసగా నేతలంతా హాట్‌కామెంట్స్ చేయడం తో బీఆర్ఎస్ యాక్టివ్ మోడ్‌లోకి వచ్చినట్టయ్యింది.

**గులాబీబాస్ రంగంలోకి దిగే వార్తలతో పార్టీ శ్రేణులు ఖుషీ!**

మొత్తంమీద గులాబీబాస్ రంగంలోకి దిగుతుండటంతో పార్టీ శ్రేణులు ఖుషీ అవుతున్నారు.అంతేకాదుత్వరలోనే జరిగే రెండు బహిరంగ సభలతో పార్టీకి పూర్వ వైభవం ఖాయమని భావిస్తున్నారు. ఐతే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు గులాబీ బాస్ జనంలోకి వస్తుండటంతో అటు కాంగ్రెస్ పార్టీకూడా అలర్ట్ ఐనట్లు తెలుస్తోంది. కేసీఆర్‌ను ఎదుర్కొనే విషయంలో ప్రతివ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం.

# రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

హైదరాబాద్, నీలగిరివార్త : మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా.. జీహెచ్ఎంసీ రంజాన్ నెలలో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెప్పారు. అలాగే.. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్, రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని డిపార్ట్‌మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ తెలిపారు. మసీదులు, ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ ఏర్పాటు, తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు.. మసీదులకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మసీదుల వద్ద ఈద్గాల వద్ద విద్యుత్ ఎమ్జ్గ÷న్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మసీదుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్ల కోసం బారికేట్లు ఏర్పాటు చేయడానికి ఆర్అండ్‌బీ విభాగం సిద్ధంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. రంజాన్ నెల నేపథ్యంలో ప్రజలకు పాల ఇబ్బందులు లేకుండా ఉండడానికి అవసరాలకు తగిన పాలను సరఫరా చేస్తామని డైరీ అధికారులు తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జేఏడీ అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలిపారు. రంజాన్ పండగ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. రంజాన్ పండుగ దృష్ట్యా ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. పండగ రోజు ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# అర్థంపర్థం లేని హామీలు

- సీఎం రేవంత్ తీరుతో ప్రజల్లో గందరగోళం
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు ఖాయం
- మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజం



**హైదరాబాద్- నీలగిరివార్త :** అర్థంలేని హామీలతో సీఎంరేవంత్ ఆయన గందరగోళానికి గురికావడమే కాకుండా, ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ దేశంలో ఎన్నడైనా ఎక్కడైనా కాంగ్రెస్ బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టిందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో లేదా ఇప్పుడు బలహీన వర్గాలకు చెందిన నేతలు ముఖ్య మంత్రులయ్యారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకుకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు ఇలా ప్రతి విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజులలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీసామని, కొట్లాడతామని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలకు ఇక చెక్

మొదటిపేజీ తరువాయి..




ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ. 15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ. 350 కోట్లు సీజ్ చేస్తాం. రూ. 183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ. 350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ. 183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# హస్తం పార్టీ హనీమూన్ ముగిసింది!

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించినా రేవంత్ సర్కారుకు క్షేత్రస్థాయిలో ఆశించిన సానుకూలత రావడం లేదు. కాంగ్రెస్ సర్కార్ పథకాలు అమలు చేస్తున్నా అవి విడతల వారీగా అందుతుండడం, నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టడం వల్ల మొదట్లోనే వ్యతిరేకత మూటగట్టుకుంది. రూ. 2 లక్షల లోపే రుణం ఉన్నా రుణమాఫీ అందని రైతులు చాలా మంది ఉన్నారు. రుణమాఫీ పేరుతో దాదాపు ఏడాదికి పైగా రైతు భరోసా ఇవ్వనేలేదు.

**రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్తి**

వీటి కారణంగా ప్రభుత్వానికి సానుకూలత రాకపోగా, ప్రజల్లో రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుంది. దీంతో 'బీఆర్ఎస్ ప్రభుత్వమే మేలేమో!' అనే భావన మొదలైంది. ప్రభుత్వానికి సరైన దిశా నిర్దేశం లేకపోవడం, ఏ అంశంపై దృష్టి పెట్టాలో స్పష్టత లేకపోవడమే వీటికి ప్రధాన కారణం. ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నప్పుడు తప్ప,అనంతరంవీటిని క్షేత్రస్థాయి లోకి తీసుకెళ్లడంలో పార్టీ పూర్తిగా విఫలమవు తోంది. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య గ్యాప్ పెరగడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కిందస్థాయిలో సరైన ప్రచారం లభించడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గందరగోళంగా ఉంటున్నాయి. కొన్ని రోజులు మూసీ సుందరీకరణ, హైడ్రాతో హైదరాబాద్ చెరువుల పరిరక్షణ అంటూ హడావుడి చేశారు. మరికొన్ని రోజులు కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫార్ములా కారు రేస్, ఫోన్ ట్యాపింగ్ అంశాలను తీసుకొచ్చి అనంతరం వాటి ఊసే ఎత్తకపోవడంతో ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికే ఏదో ఒక అంశాన్ని లేవనెత్తుతుందనే ప్రతిపక్షాల వాదనకు బలం చేకూర్చి నట్టవుతుంది. ఇవన్నీ ఆరంభ శూరత్వంలా మిగిలిపోతున్నాయి.

**కులగణన, ఎస్సీ వర్గీకరణ గందరగోళం**

కులగణన, ఎస్సీ వర్గీకరణను చారిత్రాత్మక నిర్ణయాలుగా కాంగ్రెస్ నేతలు చెబుతున్నా వీటిపై ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ అంశాలపై పార్టీ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇవ్వడం కన్నా మేధావులు, నిపుణులతో వివరాలు అందించి ఉంటే ప్రజల్లో విశ్వాసం ఏర్పడుతుంది. కులగణన విషయం లో అసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అంశాన్ని లేవనెత్తడంతో ఇందిరాగాంధీ కుటుంబ వివరాలు కూడా చర్చకు వచ్చి అసలైన అంశం పక్కదారిపట్టింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు అనవసర విషయాల పై కాకుండా సర్కారు-అమలుచేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తే సానుకూలత ఏర్పడే అవకాశాలుంటాయి. 1983లో టీడీపీ ఆవిర్భావం తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతున్నారనే నినాదం మీద జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతున్నట్టుగా వ్యవహరిస్తోందనే విమర్శలొస్తున్న నేపథ్యం.సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో గడిపే సమయం కంటే ఢిల్లీలోనే ఎక్కువ సమయం కేటాయిస్తున్నట్లు వారి పార్టీ నాయకులు, కార్యకర్తలే ప్రయివేట్ సంభాషణలో ప్రస్తావిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్ ముఖ్యమంత్రి అని,వాస్తునునమ్మి సచివాలయానికి రారని కాంగ్రెస్ పార్టీ విమర్శించేది. అయితే, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ సీఎం కూడా వాస్తుకు భయపడే కమాండ్ అండ్ కంట్రోల్ ఆఫీస్ ద్వారా పని చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శించే అవకాశాలు ఇస్తున్నారు. ఎక్కడి నుంచి పని చేసినా, ఆయనకు పార్టీపై పూర్తి కమాండ్,పాలనపై కంట్రోల్ లేకుండా పోతున్నసూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికీ ఆయన సీఎంగా ఒక బలమైన ముద్ర వేయలేకపోవడమే దీనికి నిదర్శనమనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

**కేసీఆర్‌పై వ్యక్తి గత విమర్శలు కూడా మైనస్సా**

కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యక్తిగత విమర్శలు కూడా మితిమీరడంతో పార్టీకి ప్లస్ కంటే మైనస్సే అవుతుంది. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పదునైన మాటలతో ఘాటైన విమర్శలు పదేపదే చేస్తుండడంతో కేసీఆర్‌పై జాలి పెంచేలా ఉంటున్నాయి. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా మంత్రులు, ఎమ్మెల్యేల కార్యాలయాల్లో బీఆర్ఎస్ పాలనలో ఉన్న అధికారులే కొనసాగుతున్న పరిస్థితుల్లో గతంలో పలుసందర్భాల్లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై కఠినంగా వ్యవహరించిన అధికారులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కీలక అధికారులుగా ఉండడం పార్టీ కేడర్‌కు నచ్చడం లేదు. పార్టీ కేడర్‌ను పట్టించుకోకుండా అధికారుల అండతోనే పాలన సాగిస్తే నేతలు, కార్యకర్తలు పార్టీకి దూరమవుతారు. కార్యకర్తలు దూరమైతే ఫలితం ఎలాఉంటుందో? ఇప్పటికేచరిత్ర అనేక గుణపాఠాలను రాసిపెట్టి ఉంచింది!

**మెడపై కత్తిలా ఫిరాయింపుల కేసు**

పార్టీ ఫిరాయింపులపై గతంలో బీఆర్ఎస్‌ను విమర్శించిన కాంగ్రెస్ ఇప్పుడు అదే బాటలో నడుస్తుంది. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన ప్రజా ప్రతినిధులపై సుప్రీం కోర్టులో ఉన్న కేసు మెడపై కత్తిలా వేలాడుతోంది. ఒకవేళ ఈ కేసులో ప్రతికూల తీర్పు వస్తే పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగడమే కాకుండా, ఉప ఎన్నికలకు వెళ్లడం కాంగ్రెస్‌కు ఇబ్బందిరకమే.

**కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమస్యలు**

కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో పార్టీకి నిత్యం సమస్యలొస్తున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో ఒక సమస్యపై గళమెత్తుతున్న పరిస్థితి.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఒకసారి కాంగ్రెస్‌లో చేరినట్టు, మరోసారి బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్లినట్టు,చివరికి కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు ఇలాగందరగోళ వార్తలతో పార్టీకి మంచి కంటే చెడే ఎక్కువ అవుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, నేటికీ సీఎల్పీకి కార్యవర్గం లేదు.మంత్రివర్గ విస్తరణ చేపట్టలేదు. టీపీసీసీకి కూడా కార్యవర్గం లేదు. ప్రభుత్వానికి, టీపీసీసీకి, ఏఐసీసీకి మధ్యగ్యాప్ ఉండడంతో పదవులను భర్తీ చేయడంలోఆలస్యమవుతుంది. పార్టీ కష్టంలో ఉన్నప్పుడు శ్రమించిన కార్యకర్తలకు ఇవ్వాల్సిన దాదాపు 600 డైరెక్టర్ పోస్టులు ఇప్పటికీ భర్తీ చేయలేదు.దీనికి కారణం ముఖ్యమంత్రికి, మంత్రులకు సమన్వయం లేకపోవడమే. మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య కూడా సమన్వయం లేదు. టీపీసీసీ అధ్యక్షుడికి కింద స్థాయి పార్టీ క్యాడర్‌కి మధ్య సమన్వయం లేదు. సీఎంఢిల్లీటూర్లతో, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ ఫారిన్ టూర్లతో బిజీగా ఉంటున్నారు. బాధ్యతలు చేపట్టిన5 నెలల్లో కనీసం 5 జిల్లాల ను కూడా పర్యటించని టీపీసీసీ అధ్యక్షులు మూడు విదేశీ పర్యటనలు చేశారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు

**సోషల్ మీడియాలోనూ విఫలం?**

ప్రజలకు చేరువ కావడంలో,ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక భూమిక పోషిస్తుంది. వినియోగించుకోడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. సొంత హ్యాండిల్స్‌లో సెల్ఫ్ గోల్స్ కొట్టుకుంటూ ప్రత్యర్థుకు అస్త్రాలందిస్తూ పార్టీ నవ్వుల పాలవుతోంది. సోషల్ మీడియాలో బలంగా ఉండే బీఆర్ఎస్ ప్రచారానికి కాంగ్రెస్ కౌంటరిచ్చే సంగతి దేవుడెరుగు, కనీసం సమాధానం కూడా ఇవ్వలేకపోతోంది. కొత్త తరాన్ని ఆకర్షించాలంటే సోషల్ మీడియాను తక్షణం బలోపేతం చేయడం కాంగ్రెస్ ముందున్న పెద్ద సవాల్ గ పరిణమించింది.

**పార్టీ కమిటీల పనితీరూ అంతంతే..**

టీపీసీసీ అధ్యక్షులు పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్ కేంద్రంగా పని చేయాలి. ప్రస్తుత అధ్యక్షులు ప్రయివేట్ గెస్ట్ హౌజ్‌ల నుంచి ఎక్కువ పని చేస్తున్నారని, ఆ పార్టీ నాయకులే గాంధీభవన్‌లో వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన వ్యక్తిగత సిబ్బందికి కనీసం జవాబుదారీతనం లేకపోవడంతో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. పైరవీకారులు, ప్రజల్లో పలుకుబడి లేని నాయకులను ఆయన అంటిపెట్టుకోవడంపై కేడర్ గుర్రుగా ఉంది. దీనిని గుర్తించకుండా గుడ్డిగా ముందుకెళ్తే సాధారణ కార్యకర్త నుంచి అధ్యక్షుడిగా ఎదిగిన మహేశ్ కుమార్ ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి వస్తుంది. టీపీసీసీఅధ్యక్షులుపార్టీని బలోపేతం చేయడం కన్నా ఎక్కువ సమయం ముఖ్యమంత్రి, మంత్రుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ పార్టీని గాలికొదిలేస్తున్నారని పార్టీ శ్రేణులు బహిరంగంగా మాట్లాడుతున్నారు. ఏదైనా సందర్భంలో ఎవరైనా గాంధీ భవన్‌లో గంట గడపాల్సి వస్తే ఎవరి గోల వారిదే? అన్నట్టు ఉంటుంది. స్థానిక సంస్థలు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ పార్టీ జిల్లా కాంగ్రెస్ కమిటీలను, రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించుకునే అంశంపై ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేకపోయారు. కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన యువజన, ఎన్.ఎస్.యూ.ఐ, మహిళా, సేవాదళ్ సంఘాలు చురుగ్గా పనిచేయడం లేదు. ఇది 10 పర్సెంటేజీ సర్కారంటూ, ఢిల్లీ హైకమాండ్‌కు తెలంగాణ నుంచే భారీగా నిధులు వెళ్తున్నాయంటూ ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. గతంలో కర్ణాటకలో పర్సెంటేజీ ప్రభుత్వమని విమర్శలు ఎదుర్కొన్న బీజేపీ ప్రభుత్వం ఓడిపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ పర్సెంటేజీ అపవాదాన్ని తొలగించుకోకపోతే ఇబ్బందులు తప్పవు.

**ఎదురీత తప్పదని సర్వేలో వెల్లడి**

ఇన్ని సవాళ్ల మధ్య ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురీత తప్పదని పీపుల్స్ పల్స్ క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడయ్యింది. ప్రజల్లో సన్నగిల్లుతున్న విశ్వసనీయతను తిరిగి పొందడానికి వెంటనే రాజకీయ వ్యూహాన్ని మార్చుకోవడం తప్పనిసరి. దీనికి పార్టీని, ప్రభుత్వ పనితీరుని పారదర్శకంగా సమీక్షించుకుని, ప్రక్షాళన చేస్తూ ప్రణాళికలు అమలు చేయాలి. ఇవేమీ చేయకుండా పార్టీ ఇన్చార్జీగా దీపాదాస్ మున్సీ స్థానంలో మీనాక్షి నటరాజన్ వచ్చినా ఏదో మ్యాజిక్ జరిగిపోయి కాంగ్రెస్‌కు ఇప్పటికప్పుడు మైలేజీ పెరుగుతుందనుకోవడం పగటి కలే!!

**బోటుకు చిల్లుపడితే అందరం మునుగుతాం!**

ఇటీవల ఒక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ బోటుకు చిల్లు పడితే అందరం మునుగుతాం అని వ్యాఖ్యానించారు.పార్టీలో అసమ్మతి అసంతృప్తి మొదలవడంతోనే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారనే ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో పది మందికిపైగాఎమ్మెల్యేలు అసంతృప్తి గా ఉన్నారనే వార్తలొస్తున్నా, అంతకంటే ఎక్కువే ఉండవచ్చనే ప్రచారం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ బోటుకు చిల్లులు పడినట్టే కనిపిస్తుంది. సరైన మరమ్మతులు చేసి చిల్లులను పూడ్చుకోవాలి. లేకపోతే పార్టీ పుట్టి మునగడం ఖాయమని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. మరి పార్టీ అధిష్ఠానం కొత్త ఇన్చార్జీతో ఏ మేరకు కాంగ్రెస్ బోటుకు మరమ్మతులు చేస్తుందో కాలమే నిర్ణయించాల్సి ఉందని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.




# స్టార్టప్‌లకు తెలంగాణ ప్రోత్సాహం

**గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం**

**హైదరాబాద్, నీలగిరివార్త :** స్టార్టప్ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి. యాక్సెస్ తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుంది.



# కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

మొదటిపేజీ తరువాయి..

రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెల తాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల పక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం

19-2-2025





## అలాంటి ప్లాట్లను కొనుగోలు చేయవద్దు హైడ్రా కమిషనర్...



కూకట్ పల్లి ఫిబ్రవరి 18 నీలగిరి వార్త

వ్యవసాయ భూముల పేరుతో అనధికార లేఔట్లలో విక్రయిస్తున్న ప్లాట్లను కొనుగోలు చేయవద్దని ప్రజలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. నిబంధనల ప్రకారం లేఅవుట్ అభివృద్ధి చేస్తే తెలంగాణ ప్రభుత్వానికి ఫీజు కట్టాలన్నారు. అయితే కొందరు బూములను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వ్యక్తులు సంస్థలపై చర్యలు తప్పవని ఆయన ఘాటుగా హెచ్చరించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని ఇల్లు కడితే కూల్చివేస్తామని తర్వాత నష్టపోయామని బాధపడితే తాము ఏం చేయలేము అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ ప్రజలకు సూచించారు. కాగా హైడ్రా పై హైకోర్టు మరోసారి సీరియస్ అయింది. రాత్రికి రాత్రే హైదరాబాద్ ను మార్చలేరంటూ హైడ్రా పై హైకోర్టు మరోసారి మండిపడింది. శనివారం విచారణ చేపట్టి ఆదివారం కూల్చివేతలు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వారంతారాల్లో చర్యలు చేపట్టొద్దని సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్న అందుకు విరుద్ధంగా హైడ్రా వ్యవరించడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. కూల్చివేతలపై హైడ్రా ఇన్స్ స్పెక్టర్ రాజశేఖర్ హాజరై వివరణ ఇవ్వాలంటూ విచారణ ఈనెల 20వ తారీకు వాయిదా వేసింది.

## హాస్టల్ నిర్వాహకులతో వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ సమావేశం



కూకట్ పల్లి ఫిబ్రవరి 18 నీలగిరి వార్త

ఎస్సార్ నగర్ అమీర్ పేట్ కృష్ణానగర్ 127 మహిళా హాస్టల్స్ నిర్వాహకులతో వెస్ట్ జోన్ డిసిపి ఎస్ఎం విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిసిపి వారికి పలు సూచనలు చేశారు హాస్టల్స్ చుట్టూ సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని హాస్టల్ ప్రాంగణమంతా మంచి లైటింగ్ ఉండాలన్నారు. సెక్యూరిటీ గార్డ్ అన్నివేళలా ఉండాలని సందర్శకుల రికార్డు నిర్వహణ వర్కర్స్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని హాస్టల్ నిర్వాహకులకు డిసిపి సూచించారు. ఈ కార్యక్రమంలో 127 హాస్టల్ నిర్వాహకులతో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏడుగురు మహిళల అరెస్ట్...

కూకట్ పల్లి ఫిబ్రవరి 18 నీలగిరి వార్త

కూకట్ పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్ బి కాలనీ అడ్డాగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏడుగురు మహిళ లను కూకట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్ పల్లి ఎస్సై నాగేశ్వరరావు నేతృత్వంలో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించిన పోలీసులు ఏడుగు రు మహిళలు విటులను ఆకర్షిస్తుండగా అదుపులోకి తీసుకొని కూకట్ పల్లి ఎమ్మార్వో స్వామి ముందు హాజరు పరచగా అనంతరం ఎమ్మార్వో స్వామి వారిని ఏడాది పాటు బైండోవర్ చేయాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో విచ్చలవిడిగా యువతను పక్కదారి పట్టిస్తూ యువత జీవితాలతో ఆటలాడుకుంటూ తమ జీవితాన్ని నాశనం చేసుకుంటూ తప్పుదారిలో నడుస్తున్న ఎటువంటి వారిని అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలవ్యాప్తంగా విద్యానగర్ రాంనగర్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ సికింద్రాబాద్ బల్కంపేట సనత్ నగర్ అమీర్ పేట్ కూకట్ పల్లి మాదాపూర్ కేంద్రాలుగా జరుగుతున్న వ్యభిచార వృత్తిని కొనసాగిస్తున్న అసాంఘిక కార్యకాల పాలకు పాల్పడుతున్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై ఎస్ఓటి పోలీసుల నిఘా కొనసాగుతుందని వారి వివరాలు సేకరించే పనిలో పోలీసులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అసాంఘిక కార్యకలాపాలు లేని సమాజాన్ని స్థాపించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పోలీసులు తెలిపారు.

## కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి



నీలగిరి వార్త, కొండమల్లె పల్లి:

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని కలెక్టర్ కార్యలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసిన పాలిటెక్నిక్ పోటీ పరీక్షల కోసం పంపిణీ చేసిన స్టడి మెటీరియల్స్ గురించి వివరించారు. అలాగే విద్యార్థుల అభివృద్ధి కోసం రేఖా శ్రీధర్ రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకొని కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం తమ వం తుగా ను చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్ర మాలపై కలెక్టర్ గారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా మేరమా యాడి పూజా కార్యక్రమం



నీలగిరివార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న బంజారా భవన్ దగ్గర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలూ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దండి మేరమ్మ యాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, 26 గ్రామపంచాయతీల బంజారా పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొని ఈ పూజని విజయవంతం చేశారు.

# సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి

**కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది**

**తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి**

**గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం**





నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు.. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు.

కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. 14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు.

**చౌడమ్మ తల్లికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత**

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ.14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా చంద్రపట్నం

**-3వ రోజు కూడా భారీగా తరలి వచ్చిన భక్తజనం**

**- స్వామివారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:







శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరలో భాగంగా 3వ రోజు మంగళవారం చంద్రపట్నం కార్యక్రమాన్ని యాదవ పూజారులు కన్నుల పండుగగా నిర్వహించారు. పసుపు, కుంకుమలతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్ర పట్నంపై దక్షిణం దిక్కున లింగమంతులస్వామివారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవిని కూర్చోబెట్టి కళ్యాణంను యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ, చంద్రుడు ఆకాశంలో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఎంతో ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమికి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకమన్నారు. చాలా సంవత్సరాలనుండి ప్రతి రెండేళ్లకి ఒక్క సారి మాఘశుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి భక్తులు కుల, మతాలకు అతీతంగా తరలి వచ్చి స్వామి వారి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని తెలిపారు. త్రాగు నీటి వసతి, ఎండ వేడిమి నుండి భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్ టిసి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగా వినియోగించుకొంటున్నారని, భక్తులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంతేబోయిన, తండు వంశీయులు, భైరాని తేరాచీరల యాదవ పూజార్లు, దేవాలయ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

**స్వామివారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శ్రీ లింగమంతులస్వామికి ప్రతేక బోనం వండి నెత్తిన పట్టుకొని స్వామివారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా పాలకవర్గం, యాదవ పూజారులు ఆమెకు జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఆమెతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్ రావుతో పాటు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీలనాయకులు, అధికారులు,స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 860 హాబిటేషన్స్ ఉండగా, 17 హాబిటేషన్సలో త్రాగునీటి సమస్య ఉందని, ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై అధికారులు స్పందించి రేజాయిన్డర్ జారీ చేయాలని తెలిపారు. బోర్ వెల్స్ లను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ కు సంబంధించి రోజువారీ రిపోర్టులు సమర్పించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సిఈ రవి, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని నర్సరీని సందర్శించిన అధికారులు





ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో ఎంపీడీఓ విజయ్ కుమార్ జడ్పీ సీఈవో విద్యాలత గ్రామ కార్యదర్శి శ్రీనాథ్ ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ లతో కలిసి అంగన్వాడి స్కూల్ ను సందర్శించి పిల్లలతో కాసేపు మాట్లాడారు అక్కడ వారికి పౌష్టికాహారం వంటకాలు ఎలా అందుతున్నయో లేదో వాటిలో నాణ్యత సరిగా ఉందో లేదో తెలుసుకొని వంటకాలను పరిశీలించి అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ వంటకాలలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు ఆ తర్వాత గ్రామ నర్సరీని సందర్శించారు అక్కడ పెరుగుతున్న మొక్కలను పరిశీలించి ఎండాకాలంలో మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.

## విద్యా రంగాన్ని కాపాడుకుందాం, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచుకుందాం

### ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికి 1, ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

డిండి దేవరకొండ నీలగిరి వార్త

వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎమ్మెల్సీగా టి పి యు ఎస్ మద్దతుతో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి కి 1 ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ డిండి మండల కేంద్రంలోని అధ్యాపక, ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెతావత్ లాలూ నాయక్ మాట్లాడుతూ పాత ప్రభుత్వంలోనే జీతాలు, డి ఎ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్,మెడికల్ బిల్లులు, సిపిఎస్ జిపిఎస్ ఏరియల్ రాక ఉపాధ్యాయలు ఇబ్బందులు పడుతున్న కూడా ప్రభుత్వంకు భజన చేయడం పాలభిషేకాలు చేయడం తప్ప ఎలాంటి ఉద్యమాన్ని నడపలేదు.టి పి యు ఎస్ సంఘం పులి సరోత్తం రెడ్డి ఉద్యమ కార్యాచరణ మరియు ఆర్.టి.ఐద్వారా బిల్లుల చెల్లింపు మీద నిరంతర పోరాటం ఆర్టికల్స్ రాయడం ప్రభుత్వం మీద ఒత్తిడి వచ్చేలా చేయడం జరిగింది.కాబట్టి విజ్ఞులైన ఉపాద్యాయులు అలోచించి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాద్యక్షులు వానం నరేంద్ర రెడ్డి. దేవరకొండ అసెంబ్లీ కన్వినర్ ఏటి కృష్ణ సిన్కార్ సైదా. వావిళ్ళ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహాశివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ముఖ్యమంత్రికి రాజన్న ప్రసాదం ఆశీర్వచనం అందజేసిన అర్చకులు.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహా శివరాత్రి జాతర వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఎంపీ ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆలయ అర్చకులు అధికారులు మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు అనంతరం ఆలయ అర్చకులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజన్న ప్రసాదం అందజేసి వేదో ఆశీర్వచనం అందజేశారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం ( కైలాసపురం) రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత యాదయ్య దంపతులు, బాలేష్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, శ్రీ రేణుక ఎల్లమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని, రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా ఈరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, దైవ నామస్మరణ తోటి మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు, 23 - 02 - 2025 రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బీసీ నేత లింగంపెల్లి దేవయ్య కుటుంబాన్ని పరామర్శించిన కొండ దేవయ్య పొలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన వేములవాడ మండల రూరల్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు లింగంపల్లి దేవయ్య తండ్రిగారైన శ్రీ శే లింగంపల్లి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కీ.శే లింగంపల్లి రాజయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనసార భగవంతున్ని బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య మరియు పొలాస నరేందర్ ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపారు..

### జిల్లా బీసీ నేత గోగికారి సత్యం గుండె పోటుతో మృతి పట్ల రాష్ట్ర బీసీ నేతలు సంతాపం

రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉపాధ్యక్షుడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వేములవాడ కమిటీ ఉపాధ్యక్షులు గోగికారి సత్యం గుండె పోటుతో మృతి చెందడం చాల బాధాకరమని సత్యం అకాల మృతి పట్ల కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మరియు పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు సత్యం మృతికి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నేతలు మారం కుమార్ జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉపాధ్యక్షులు తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బీసీ సాధికారిత సంఘం కొండ కనకయ్య జిల్లా బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి ఉయ్యాల భూమయ్య జిల్లా కార్యదర్శి బీసీ సాధికారిత సంఘం
తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాల మద్దతు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో గౌడ అఫీషియల్స్ ,ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షలు కోడూరి మహేందర్ గౌడ్, కోశాధికారి పర్కాల మురళి గౌడ్‌లు మాట్లాడుతూ పట్టభద్రుల ఉన్నతి కోసం, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం గౌడ సంఘాలు కలసికట్టుగా కృషి చేయాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు, అవసరమైన వారికి ఉచితంగా స్టడీ మెటీరియల్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని ఆయనకు పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత అండగా నిలువల్సిన తరణమిదేనన్నారు. కరోనా సమయంలో చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయి అనాధలైన ఇద్దరు అమ్మాయిల దాదాపు మూడు లక్షలు అందజేసిన గొప్ప మనసున్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఆయన ఆ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తారనే నమ్మకం ఉండడం వలన గౌడ సంఘాల ద్వారా ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. పట్టభద్రులు,నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువత పక్షాన తన గొంతు వినిపించడానికి ఈ ఎన్నికల బరిలో నిలిచిన అయనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు పార్వతి నర్సయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కోడూరి మహేందర్ గౌడ్, మంద పరశురాం గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, నేరెల్ల నాగన్న గౌడ్, గడ్డమీది రాజేషం గౌడ్, పంజాల మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



పాఠశాలల్లో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి సూచించారు. జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫోక్సో చట్టంపై ప్రైవేట్ స్కూల్స్ యాజమానులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోక్సో చట్టం, స్కూల్లో టీచర్ బాధ్యతలను వివరించారు. స్కూళ్ళలో ఇలాంటి సంఘటనలు ఎదురైతే రిపోర్ట్ చేయాలని, బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. కోర్టుల్లో ఫ్రెండ్లీ ప్రొసిజర్స్ ఫాలో అవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ కి బ్యాడ్జెస్ ప్రధానం చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో మొదటిసారిగా ప్రొటెక్షన్ ఆఫీసర్లను మన కామారెడ్డి జిల్లాలోనే నియమించడం జరిగిందన్నారు. వారు పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, యూనిసెఫ్ తెలంగాణ, ఏపీ, కర్ణాటక ఇంచార్జి సోనీకుట్టి జార్జ్, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్రవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రూరల్ సిఐ రామన్,దేవునిపల్లి ఎస్సై రాజు,సిబ్బందితో కలిసి మధ్యాహ్న సమయంలో బైపాస్ వద్ద నిజామాబాద్ నుండి కామారెడ్డికి వస్తున్న వాహనాలను తనిఖీలు నిర్వహించగా వాహనాల తనిఖీలో భాగంగా కారులో మోటార్ సైకిల్ పై నిషేధిత గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుండి సుమారు 445 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని వారి వద్ద నుండి ఒక కారు,మరియు మోటారు సైకిల్,నాలుగు మొబైల్ ఫోన్స్, స్వాధీనపర్చుకొని వారిని రిమాండ్ కి తరలించడం జరిగిందని రూరల్ సీఐ రామన్ వెల్లడించారు. ఈ కేసును చాక చైక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన కామారెడ్డి రూరల్ సి.ఐ.రామన్,దేవునిపల్లి ఎస్సై రాజు,క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్, రామస్వామి,బాలకృష్ణ, రాజులను కామారెడ్డి సబ్ డివిజనల్ అధికారి చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ సింధూ శర్మ అభినందించారు.

## ఆర్థికంగా ఆదుకున్న చిన్ననాటి పదవ తరగతి మిత్రులు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేయులు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. ఇతను స్థానిక కొండమల్లెపల్లీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు అందరు కలిసి ఆర్థిక సహాయం రూ.46000 మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులు సునమోని యాదయ్య, అనిమల్ల సురేష్, అందుగుల ఏడుకొండలు, బొడ్డుపల్లి శేఖర్, రామవత్ లచ్చిరం, బొంత కొండల్, మరేపల్లి మల్లేష్, కొర్ర రాజు, వస్కుల శ్రీరాములు, వస్కుల యాదయ్య, కుంచం వేణు, ఎలిమినేటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఏ.జి.పి ఉప్పల గోపాలకృష్ణ మూర్తి జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

హుజూర్ నగర్ పట్టణంలో మంగళవారం మాజీ ఏ.జి.పి. ఉప్పల గోపాల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్లు కుక్కడపు బాలకృష్ణ, నట్టే సత్యనారాయణ,రవికుమార్, కృష్ణయ్య, బొబ్బ కోటి రెడ్డి, అంబటి శ్రీనివాస, జూనియర్ అడ్వకేట్ లు సైదా హుస్సేన్, జుట్టుకొండ సంధ్య, పసుపులేటి వీరు ,చిట్టిపోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా దేవాలయంలో అత్యధికంగా అన్నప్రాసనలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహొర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం విరాళం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో ఓల్డ్ నేషనల్ హైవే సెవెన్-7 రోడ్డుపై ఇంటర్నేషనల్ హొటల్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలలో భాగంగా, తమ వంతు సహాయంగా కామారెడ్డి పట్టణంలో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఈరోజు 30 వేల రూపాయలను సిసిటివి కెమెరాల ఏర్పాటుకు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస వర్మ, ఇన్చార్జ్ సంతోష్, పట్టణ ఎస్ఐలు పాల్గొనడం జరిగింది. అదేవి ధంగా మిగతా దాతలు కూడా సహకరించి సీసీ కెమెరాలు ఏర్పా టుకు తమ వంతు సహాయం చేయవలసిందిగా కోరడం జరుగుతుంది.

## రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణశాఖ సిబ్బంది పై దాడి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయములో మద్యం మత్తులో కానిస్టేబుల్ పై దాడిచేసిన రవాణా సరుకు వాహన యజమాని సిరిసిల్లా మోటారు వాహన అధికారిని దూశించి కానిస్టేబుల్ పైన చెయ్ చేసుకొన గా కానిస్టేబుల్ మోచేయి పైన గాయం అయింది. మంగళ వారం ఉదయం ఎనమిది గంటల సమయములో రాజన్న సిరిసిల్లా జిల్లా సిరిసిల్లా మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్ వాహన పరిమితికి మించి బూడిద రవాణా తో అధిక బరువుతో వెళుతున్న రెండు వాహనాలను సీజ్ చేసినందుకు గాను ఆ యొక్క వాహన యజమాని రవాణా కార్యాలయముకు మద్యం మత్తులో చేరుకొని కార్యాలయములో ఉన్న ఫార్నిచర్ ధ్వంసం చేసిఉద్యోగ నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ప్రశాంత్ పైన దాడిచేశాడని జిల్లా రవాణా అధికారి లక్ష్మన్ తెలిపారు మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రైవేట్ వ్యక్తి డబ్బులు డిమాండ్ చేశాడు అన్నది అవాస్తవం అన్నారు. మోటారు వాహన తనిఖీ అధికారి వంశీధర్ ను మరియు కార్యాలయ సిబ్బందిని వివరణ కోరగా లారీ యజమాని తాగి గొడవ చేసినట్టు తెలిపారు అనంతరం పోలీసు వారికీ సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రానున్న వేసవికాలములో జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉమ్మడి నిజామాబాదు జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. శరత్ అన్నారు. మంగళవారం జిల్లాకు చేరుకున్న ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌తో కలిసి పలు అంశాలపై ముఖ్యంగా త్రాగునీటి పై చర్చించారు. వచ్చే వేసవి కాలం లో గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, అవసరమైన పక్షంలో అద్దె బోర్ల నుండి నీటిని సరఫరా చేయాలని సూచించారు.

## బాధితురాలు లక్ష్మీకు న్యాయం చేకూర్చాలి

**వీర నారి మణుల. ఆశయ సాధన సమితి డిమాండ్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 18 :

బాధిత మహిళ పందుల లక్ష్మి కు న్యాయం చేకూర్చాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఈ మేరకు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి జిల్లా కార్యదర్శి స్పందన డిమాండ్ చేస్తూ మాట్లాడారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో కిరణా షాపు నడుపుకుంటున్న లక్ష్మీను పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీకే చెందిన మాజీ సర్పంచ్ కాంపాటి లలిత సోదరుడు సంగపంగా నరసింహారావు ప్రలోభ పర్చి , శ్రీశైలంలో వివాహం సైతం చేసుకొని మోసం చేశాడని ఆరోపించారు. అప్పటికే వివాహమైన ఆమెకు కుమార్తె ఒక కుమారుడు ఉన్నారని , ఈ కారణంగా లక్ష్మీ భర్త ప్రసాద్ లక్ష్మి ను వదిలి వేశాడని తెలిపారు. జరిగిన ఘటనలతో లక్ష్మి జీవితం చిన్న భిన్నం అయిపోయిందని , ఈ విషయంలో ఆమెకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. వివాహం చేసుకోవడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకుంటానని ఇల్లు కట్టిస్తానని తన రెండో భార్యగా ఏలుకుంటానని చెప్పి , ప్రలోభాపర్చి లొంగదీసుకున్న నరసింహారావు తో తన వివాహాన్ని చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆమె భవిష్య జీవితం అంధకారం అవుతుందని , ఆమెతో పాటు ఆమె పిల్లల జీవితాలు కూడా దెబ్బ తింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన న్యాయం కల్పించాల్సిన బాధ్యత , బాధితు రాలిని ఆదుకోవాల్సిన నైతిక ధర్మం పెద్దలపై ఉందని పేర్కొన్నారు. బాధిత మహిళ ఆమె పిల్లల జీవితాలను , వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని , సత్వరమే తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రఘునాధ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు ప్రకటించారు. బాధిత మహిళ లక్ష్మి మాట్లాడుతూ తనను ప్రలోభ పర్చి , వివాహం చేసుకున్న నరసింహారావు తనను భార్యగా స్వీకరించాలని , తనను పోషించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో అతనిపై కేసు నమోదు చేసి , శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షురాలు జ్యోతి సహాయ కార్యదర్శి త్రివేణి జిల్లా కమిటీ సభ్యులు కవిత, సరిత, విజయ, సుశీల బాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నజైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మంగళవారం వరంగల్ చారిత్రాత్మక దేవాలయం శ్రీ భద్రకాళి అమ్మవారిని జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా దర్శించుకున్నారు ఆమెకు దేవాదాయ శాఖ ఈవో శేషు భారతి ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డీఐజీ ఎం సంపత్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్ర పటానికి పూలమాల వేసి పూజించారు. పూజ్య రామకృష్ణ పరమహంస ప్రముఖ శిష్యుడు స్వామి వివేకానందను ఎట్లాగైతే తీర్చిదిద్ది, ప్రపంచానికి అందించారో, అదే విధంగా గత 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమమైన రీతిలో తీర్చిదిద్దుతున్నామని ఆర్కే సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు హాజరై ఐబీఎం కంపెనీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సెమినార్ ను పరిశీలించి, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి విద్యార్థి వారి వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ లో తగిన రీతిలో శిక్షణ తీసుకుంటే వారి కెరియర్ ఉత్తమంగా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కరస్పాండెంట్ డా. జైపాల్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, ఐబీఎం ప్రతినిధి ప్రతీక్, ప్రిన్సిపల్స్ సైదయ్య, దత్తాత్రి, నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శంకర్, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించండి




**ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా :**

**ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 18

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ జన సమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించాలని కోరారు . తను ఉద్యమ సేవకుడు అని , ఆయన పని చేసిన ప్రతి పాఠశాలను అంకితభావంతో అభివృద్ధి చేసి , ఉత్తమ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఉండి , ఏపీటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చినప్పుడు వాటిని పరిష్కరించడం జరిగిందని , పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు పోరుడిగా సామాజిక సమస్యల పట్ల స్పందించి పనిచేస్తున్నానని కావున తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు , జిల్లా కన్వీనర్ వి.బాబు , ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు ఎస్.కె సర్దార్ , బెల్లంకొండ నాగేశ్వరరావు , జంగాపల్లి రవి , బట్టు రాజేందర్ నాయక్ , గుర్రాల నాగేంద్రరావు , ప్రసాద్ , నరసింహారావు , నల్గొండ జిల్లా టీజేఎస్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు , యాదవ్ కట్ల జగన్నాథం , ప్రవీణు తదితరులు పాల్గొన్నారు .

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఇష్రాత్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు మన్నే వెంకట్ చందర్ హరీష్ చిన్న గౌడ్ వంశీ గౌడ్ అరవింద్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవికి బోనాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి కి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలను ఊరేగింపుగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, శివసత్తుల నాట్య నృత్యంలతో రేణుక ఎల్లమ్మ దేవి కి బోనాలను గ్రామ పురవీధుల నుండి ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. కోరుకున్న కోరికలు తీర్చాలని అమ్మవారిని వేడుకున్నారు. 19న బుధవారం జాతర చక్కర తీర్థం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడారు

**- జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి**

**- మహిళల, బాలికల భద్రతకు “భరోసా” పెద్దపీట.**

**- మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి**

**- భరోసా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి.**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

అత్యాచార బాధితులకు, వైద్య,న్యాయ, సైకాలజికల్ సపోర్టు, వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీస్ శాఖ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతూ సేవలందించి, జిల్లా ప్రజల మన్ననలు పొందిన కామారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభమైన తేది: 16-02-2024 నుండి అనగా ఒక సంవత్సరం ఇప్పటి వరకు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా భరోసా కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎస్పి ఆదేశానుసారం ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు.

భరోసా కేంద్రం ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులను నియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్ధేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు.

భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని అదనపు ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అదించడం జరుగుతుందని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు కామారెడ్డి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 72 కేసులు నమోదు కాగా 49 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 45 మంది బాధిత మహిళలకు 10,12,500/- రూపాయలు అందించడం జరిగిందనీ. పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు.

భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను జిల్లా ఎస్పి సింధు శర్మ ఐపిఎస్ అభినందించారని అడిషనల్ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ, భరోసా కేంద్రం ఎస్సై జి.జ్యోతి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ టి. కవిత, భరోసా సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 18

జిల్లా ఆసుపత్రిలో జరుగుచున్న విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి వారి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా వారికి కంటి సమస్యలు చేసి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## శతాబ్దపు సమస్యకు పరిష్కారం.

**మంత్రి కొండ సురేఖ కమిషనర్ అశ్విని తానాజీ వాకిడే ప్రత్యేక చొరవతో పరిష్కారం**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగసాయిపేట తెలంగాణ కాలనీ లో ఏర్పడిన డ్రైనేజీ సమస్య పరిష్కారం అయింది. ఈ మేరకు మంగళవారం వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీవాక్కడే అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ ఆదేశాల మేరకు తెలంగాణ కాలనీ సందర్శించారు. గత చాలా ఏళ్లుగా ఇక్కడి గృహవాసులు పడుతున్న డ్రైనేజీ సమస్య బాధలను కమిషనర్ కు కాలనీవాసులు వివరించారు. ఈ క్రమంలో కాలనీవాసుల ఇబ్బందులను అర్థం చేసుకొని మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు డ్రైనేజీ సమస్యను తీర్చడంలో భాగంగా ఇటు ఆ ప్రాంతంలో నిర్మించిన అపార్ట్మెంట్ వారితోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిలా వరంగల్ పిఏసిఎస్ చైర్మన్ కెదల జనార్ధన్ తోపాటు పుప్పాల రవీందర్ మొదలైన వారితో మాట్లాడడం జరిగింది. అంతేకాకుండా సమస్య పరిష్కరించడంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు తో పాటు మరి కొందరు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ కాలనీ లో మురికినీరులు మోరి ద్వారా ఉరుసు బైపాస్ రోడ్డుకు కలిపేలా కాలువ తీయడం జరిగింది. దీంతో అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ కాలనీ సమస్య తీరింది. ఈ క్రమంలో కాలనీవాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కరించడంలో కృషి చేసిన మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభించిన జైల్లో శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం వరంగల్ జిల్లా మామునూరులోని సెంట్రల్ జైలు ప్రాంగణంలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ను జైళ్ల శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా, వరంగల్ రేంజ్ డిఐజీ యం. సంపత్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాలతో కలసి ప్రారంభించారు. జైలు సూపరింటెండెంట్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మార్కెట్ నుంచి నేరుగా రైతుల వద్ద నుంచి డ్రాగన్ ఫ్రూట్ కొనుగోలు చేసేలా కార్యాచరణ**

**మట్టి పరీక్షలను సామర్థ్యం మేరకు నిర్వహించాలి**

**రైతులకు సోలార్ ప్యానల్ పంపు సెట్ల ఏర్పాటుకు చర్యలు**

**ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి**

**ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో నీటి గుంటలు ఏర్పాటు**

**సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో సింగరేణి, ఫిబ్రవరి-18:

ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు.

డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# డిమాండ్ కు అనుగుణంగా నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి**

**ప్రతి బుధవారం పాఠశాల, హాస్టల్ లలో భోజనం నాణ్యత తనిఖీ, కిచెన్ గార్డెన్, వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటును ప్రశంసించిన సీ.ఎస్.**

**ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**

**వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు**

**త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**






ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి -18:

ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రశంసించారు.

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందు బాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సిఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సి.ఎస్. తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రాగునీటి ఇబ్బందులు లేవని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. 50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి కూరగాయలను పెంచుతున్నామని, ప్రతి తరగతి విద్యార్థులకు కొన్ని మొక్కల పెంపకం బాధ్యత అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణానికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.**

**తెలంగాణ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక కాలనీవాసులు డ్రైన్ నిర్మాణానికి సహకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. నగర పరిధిలోని 42 వ డివిజన్ తెలంగాణ కాలనీలో డ్రైన్ ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల యొక్క సౌకర్యార్థం డ్రైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థానికుల తో పాటు సదరు యాజమాన్యం సహకరించాలని వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర



ఇన్చార్జి సిపి రవీంద్ర రాడే కర్ ఈ ఈ శ్రీనివాస్ టి పి ఎస్ అనిల్ ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టల బజార్ శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి ఆలయ ఉండి లెక్కింపు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం జరిగిన హుండి లెక్కింపు ద్వారా రూపాయలు 6,88,114/- వచ్చినట్లుగా ఆలయ ఈ.ఓ. ఏలపాటి రత్నాకర రెడ్డి , చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు , శ్రీమతి అరుణ,జూ.అసిస్టెంటు, దేవాదాయ శాఖ, పర్యవేక్షకులు తెలియ చేసినారు. ఈ హుండి లెక్కింపు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవా సమితి మరి యు ఆలయ మహిళా మండలి సభ్యులచే జరుప బడినది, ఇందులో పోలీసు సిబ్బంది, అర్చ కులు,ఆలయ సిబ్బంది మాజీ ధర్మకర్త గందె గోవింద రాజులు, ఓలం గోవర్ధన్, శ్యామ్ హాజరైనారు.

## క్రికెట్ రంగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతిని చాటే విధంగా మీ ప్రతిభను చూపండి

**మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి., డాక్టర్ పరుచూరి..**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 18

ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన నిర్వాహకులు మహమ్మద్, మతీన్. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర సౌష్టవానికి ఉపయోగ పడతాయని, ఆయా విభాగ క్రీడా స్థాయి గుర్తి%శీ%పు ధ్రువపత్రాలు సర్కారీ కొలువులకు కొలమానం అవుతాయని మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.. మంగళవారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్ ను దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, డివై ఎస్ వో. సునీల్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా అభివృద్ధికోసం తమ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, క్రీడల్లో గాయాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన ఆకాంక్షించారు. ఉదయం జరిగిన మ్యాచ్ లలో భాగంగా ముదిగొండ, ఏన్కూరు జట్ల మ్యాచ్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి ప్రారంభించగా, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ తల్లాడ, జూలూరుపాడు జట్ల మ్యాచ్ ను తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, జూనియర్ అసిస్టెంట్ నాగమణి, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు రూలింగ్ ట్రోఫీని బాబురావు జ్ఞాపకార్థంగా బహుమతులు అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు..
తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహ కులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు సురేష్, సిద్ధు, నాగేశ్వరరావు, క్రిస్త ఫర్, గౌస్, యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు..
క్రీడా పోటీల వివరాలు..
ఏన్కూరు పై ముదిగొండ గెలుపు..
టాస్ గెలిచిన ఏన్కూరు టీమ్ బౌలింగ్ ఎంచుకోగా.. ముదిగొండ బ్యాట్ మన్ లు 15 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేశారు. బెస్ట్ బ్యాట్స్మన్ గా నిలిచిన పవన్ 43 బంతుల్లో 5 ఫోర్లు 2 సిక్సర్లతో 68 పురుగులు చేశారు. .ఏన్కూరు బౌలర్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసుకున్నారు.
జూలూరుపాడుపై తల్లాడ గెలుపు.
టాస్ గెలిచిన తల్లాడ టీమ్ మొదట బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 121 పరుగులు చేశారు.. తరువాత బ్యాటింగ్ చేసిన జూలూరుపాడు టీమ్ 16 ఓవర్లలో 100 పరుగులు చేసి ఓటమిని పాలయ్యారు.
81 బంతుల్లో 136 పరుగుల ధీరుడు.
కల్లూరు టిం ఖమ్మం రూరల్ జట్లు తలపడగా కల్లూరు టిం లో క్రీడాకారుడు %ాఖ% జానిమియా (బబ్లూ) మొదటి మ్యాచ్ లో 81 బంతులలో 136 పరుగులు చేసి మ్యాచ్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న జెడి ఫౌండేషన్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పక్కన ఉన్న ,బూర్గంపాడు లోని బర్ల సుజాత అనే ఒంటరి మహిళ కి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా లో భాగంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షాప్ ని జేడీ ఫౌండేషన్ భద్రాచలం కో. ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, వేమూరి పవన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాత జేడీ ఫౌండేషన్ కి, జేడీ లక్ష్మీనారాయణ కి ధన్యవాదాలు తెలిపారు.

## మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి



**నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చికొనుగోలుచేయాలి**

**బాగం హేమంతరావు**

**ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత**

**రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో 18 ఫిబ్రవరి:
పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారుర. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింప య్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహిం చారు. మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మిర్చిమార్కెట్ను ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యరగర్ల హన్మంతరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కంటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్స రాలుగా ఆందోళనలు జరు తున్నప్పటికీ పాలకులు స్పందిం చడం లేదన్నారు. కేం ద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమం తరావు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించుకోక పోవడం ప, పొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి విద్యార్థినిలు

**నిర్లక్ష్యంగా ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తీరు.**

**పదవ తరగతి స్పెషల్ క్లాస్ లపై అధికారుల పర్యవేక్షణ లోపము.**

**విద్యార్థినులకు జరగరానిది జరిగితే భాద్యులు ఎవరు?**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

10వ తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం, వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి జనవరి నెల 18 నుండి ఉదయం 8 గంటల నుంచి 9 వరకు, సాయంత్రం 4.15 నుండి 5.15 వరకు రోజూ ఒక సబ్జెక్టు ఉపాధ్యాడు స్పెషల్ క్లాసులు తీసుకోవాలి. కానీ కొన్ని పాఠశాలల్లో తూ.. తూ మంత్రంగా స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయి అని ఆరోపణల నేపథ్యంలో, ఉర్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంత ప్రజల పిర్యాదు మేరకు విలేకరులు 8 గంటలకు వెళ్లగా పాఠశాల ఆవరణలో కనిపించిన కొందరు విద్యార్థినులతో మాట్లాడగా ఈరోజు భౌతిక శాస్త్రం స్పెషల్ క్లాస్, శ్రీనివాస్ సార్ రావాలి ఎదురుచూస్తున్నాం అన్నారు, ఇంతలో ఒక పేరెంట్ వచ్చి ఉపాధ్యాయులు ఇలా నిర్లక్ష్యంగా ఉంటే విద్యార్థినుల భద్రత ఎలా అన్నారు. 8.25 నిముషాలకు తీరుబడిగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రంగప్రవేశం చేసి ఏవేవో కుంటిసాకులు చెపుతూ తప్పు కప్పిపుచుకునే తడబాటు ప్రయత్నం చేయడం జరిగింది పాఠశాలలో చదివే 10మంది విద్యార్థులు, అందులో వచ్చేది 8మంది మాత్రమే. లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ ఇదేమి పద్ధతి అని విద్యభిమానులు అంటున్నారు కొసమెరుపు ఏమిటంటే ఉదయం ఇంతజరిగినా ఇదే శ్రీనివాస్ సార్ మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పాఠశాల వదిలి, శంబునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుమతి లేకుండా వెళ్ళి అక్కడ ఉపాధ్యాయుల సమయం వృధా చేస్తూ ఏమి ఘనకార్యం వెలగబెట్టాడు అంటున్నారు అక్కడివారు. ఇప్పటికైనా ఇటువంటివారి తీరుపై హెడ్ మాస్టర్, విద్యాశాఖాధికారి, జిల్లా కలెక్టరు దృష్టి సారించాలని విద్యభిమానులు, ప్రజలు అంటున్నారు.

## వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీల్లో ఫిర్యాదుల పెట్టె పద్ధతిని తీసుకొచ్చి, చలికాలంలో వేడి నీరు అందించడం,
తరుచూ గురుకులాలను, పాఠశాలలను సందర్శిస్తూ.. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని. దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, మౌలిక వసతులు కల్పించ బడుతున్నాయని, గురుకులాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులుహానిర్వర్తిస్తున్నారని కలెక్టర్ వివరించగా చీఫ్ సెక్రెటరీ
కలెక్టర్ ను అభినందించారు.
మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.
విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉ న్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు.
ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.
ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని అన్ని ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వ్యవసాయ రబీ సీజన్ లో 2 లక్షల 28 వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, రైతు భరోసా క్రింద లక్ష 63 వేల మందికి గాను 91 వేల రైతులకు వాటి ఖాతాల్లో డబ్బుకు జమ చేయడం జరిగిందని, సి ఎస్ సూచనల మేరకు ఈ ఈ స్థాయి లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ, పోలీసు విభాగాలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రమం గా ఫీడర్ చేసే వారిని అడ్డుకుంటూ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తరచుగా తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత, విద్య బోధన మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విడుదలైన ఖైదీల బాసటగా పెట్రోల్ బంకుల నిర్వహణ

**లాభాపేక్ష లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహించడం మా ఉద్దేశం**

**- జైల్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్రకారాగారము వరంగల్, మామునూరు ఆవరణంలో జైల శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన నూతన పెట్రోల్ బంక్ ముఖ్యఅతిథి డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ చే ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోల్ మరియు డీజిల్ ప్రజలకు అందజేస్తుందని అట్టి బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొని వస్తూ వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఈ యొక్క జైల శాఖ ఆసరాగా నిలుస్తుందని, లాభాపేక్ష లేకుండా పెట్రోల్ బంకులను నిర్వహించడం మా శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం అని డీజీ పేర్కొన్నారు. టి కళాసాగర్ పర్యవేక్షణ అధికారి కేంద్రకారాగారము వరంగల్, మామునూరు జైలు నందు ఎన్నో రకముల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు చేపడుతున్నామని, ఖైదీల యొక్క ఆర్థిక అవసరముల కోసం రుణములు మంజూరు చేస్తున్నామని, ఖైదీల పిల్లల కోసం స్కాలర్షిప్లు అందజేస్తున్నామని తెలియజేస్తూ, నూతనంగా ప్రారంభించబడుతున్న ఈ పెట్రోల్ బంక్ నందు 8 మంది విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ నితిన్ సేల్కర్, భారత్ పెట్రోలియం స్టేట్ హెడ్ (రిటైల్) తెలంగాణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వేద పండితులు ముఖ్య అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు తదుపరి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పెట్రోల్ బంక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పెట్రోల్ బంక్ యొక్క డిస్పెన్సరీ యూనిట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి కల్తీ లేని నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్న జైల శాఖ యొక్క పనితీరును ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి కళాసాగర్ ఉపపర్యవేక్షణ అధికారులు వెంకటేశ్వర స్వామి, ఎం జ్యోతి జైలర్ ,కే పూర్ణచందర్ డిప్యూటీ జైలర్లు, కారాగార సిబ్బంది ఎం రమేష్, అడిషనల్ కమాండెంట్ ఫోర్త్ బెటాలియన్ బిశ్వరూప్ రాయ్, టెరిటరీ మేనేజర్ బిపిసిఎల్ వరంగల్ పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు: జిల్లా కలెక్టర్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ మరియు సాయి తదితరులు పాల్గొన్నారు.